క్లుప్తంగా

బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్


కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

పాల్వంచ: పాల్వంచ మున్సిపల్ కమిషనర్‌గా డి.డాకునాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గత నెల 30న జరిగిన బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న ఎ.స్వామి గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కమిషనర్‌గా వెళ్లగా, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న డాకు నాయక్ బదిలీపై వచ్చి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా సిబ్బంది కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. డీఈ స్వరూప రాణి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌రావు, టీపీఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాల్వంచ: నేడు విద్యుత్ లైన్లలో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎన్పీడీసీఎల్ ఏడీఈ లక్ష్మణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మార్కెట్ ఏరియా, బొల్లేరుగూడెం ఏరియాల్లో ఉదయం 10 నుంచి 12 వరకు, రాహుల్ గాంధీ నగర్, కాంట్రాక్టర్స్, వెంకటేశ్వర హిల్స్ కాలనీల్లో మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు.

ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

ఇల్లెందు: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గ్రామగ్రామాన సభలు, సమావేశాలు నిర్వహించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలాధ్యక్షుడు చింతా ఉపేందర్ కోరారు. సోమవారం ఇల్లెందులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సనప గోవర్ధన్, కిన్నెర అశోక్, బచ్చల భాస్కర్, రాకేష్, చైతన్య, పాపారావు, వంశీ, వీరభద్రం పాల్గొన్నారు.

అభ్యున్నతికి ఉద్యమించాలి

సుజాతనగర్: మాదిగలంతా ఏకమై అభ్యున్నతి కోసం ఉద్యమించాలని మాదిగ ఐక్యవేదిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో సోమవారం సుజాతనగర్‌లో మొదటి నిర్మాణ సభను నిర్వహించారు. అంతకుముందు భారీ ర్యాలీ చేపట్టారు. నాయకులు కూసపాటి శ్రీనివాస్, రమేష్, నిర్మల, వెంకన్న, వేల్పుల భాస్కర్, వెంకటరాములు, రాములు, మురిపిటి నగేష్ ,కత్తి బాలకష్ణ, వెంకటేశ్వర్లు, రాజు పాల్గొన్నారు.

ఆరుగ్యారంటీలు అమలు చేయాలి

సూపర్‌బజార్(కొత్తగూడెం): రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నాయకులు గోపాలరావు, సతీష్, రాంచందర్, రాజశేఖర్, సంధ్య, లక్ష్మి, కేశమ్మ, మౌలాలి, బాబురావు, భగవాన్, పద్మ, భూషణం, మంగ, రాజేశ్వరి పాల్గొన్నారు.

వైద్యశిబిరం

పాల్వంచరూరల్: మండలంలోని దంతలబోరు హరిజనవాడలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌హెచ్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించిం మందులు పంపిణీ చేశారు. సబ్‌యూనిట్ ఆఫీసర్ జేతురాం, ఎంఎల్‌హెచ్‌పీ శ్రీనిజ, కృష్ణయ్య, విజయలక్ష్మి, జ్యోతి ఉన్నారు.

సుప్రీం తీర్పుపై సంబురాలు

టేకులపల్లి: వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు మండలంలోని రాంపురం పంచాయతీ హరిజనవాడలో సంబురాలు జరుపుకున్నారు. శంకర్, రఘు, రవి, కనుక శ్రీను, నరేష్, వల్దాస్ అశోక్, కోట రాములమ్మ, మాణిక్యం, రాధా, రుక్మినమ్మ, ప్రవీణ్, వెంకటేష్, వెంకట్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి

ఇల్లెందు: సంచార పశు వైద్యశాల 1962 ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆ విభాగంలో పని చేస్తున్న ఉద్యోగులు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. డాక్టర్ రామకృష్ణ, సమిత, సాయికుమార్, ఉదయ్‌కుమార్ లు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

పాల్వంచ: అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం మొర్రేడు వాగు నుండి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పేట చెరువు దగ్గర పట్టణ ఎస్సై డి.రాఘవయ్య పట్టుకున్నారు. ఈ మేరకు ట్రాక్టర్ సీజ్ చేసి స్టేషన్‌కు తరలించి, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

ప్రజలంతా భాగస్వాములు కావాలి

స్వచ్ఛదనం-పచ్చదనం ప్రారంభం

- ర్యాలీలు, వన మహోత్సవం, అవగాహన సదస్సులు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ప్రజా ప్రతినిధులు, అధికారులు కోరారు. ఈ మేరకు 'స్వచ్ఛదనం -పచ్చదనం' కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా విరివిగా మొక్కలు నాటారు. శ్రమదానం చేసి రోడ్లపై చెత్తాచెదారం తొలగించారు. తడి, పొడి చెత్త వేరు చేసే విధానాన్ని ప్రజలకు వివరించారు. ముమ్మరంగా అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


పాల్వంచరూరల్: శ్రమదానం నిర్వహిస్తున్న కొత్వాల శ్రీనివాసరావు, అధికారులు


ఇల్లెందు: ఇల్లెందులో నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే కనకయ్య, మున్సిపల్ చైర్మన్ డీవీ తదితరులు


సింగరేణి(కొత్తగూడెం): 10వ వార్డులో.


జూలూరుపాడు: పాపకొల్లులో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


కొత్తగూడెంరూరల్: మొక్క నాటుతున్న ఎమ్మెల్యే కూనంనేని


టేకులపల్లి: బొమ్మనపల్లిలో ర్యాలీ..


ఇల్లెందురూరల్: కొమరారం హైస్కూల్‌లో..


కొత్తగూడెంఅర్బన్: తడి, పొడి చెత్తపై అవగాహన..


35వ వార్డులో శ్రమదానం

నేడు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ రాక

చుంచుపల్లి: మండలంలోని బాబు క్యాంపు ఏరియాలో నిర్మించిన సీపీఐ కార్యాలయం రజబ్ అలీ భవన్, చంద్ర సత్యనారాయణ, సీత మనోహర్ మెమోరియల్ మీటింగ్ హాల్‌ను మంగళవారం పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ప్రారంభించనున్నారు. ఈవిషయాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్‌పాషా ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ, ప్రజా సంఘాల నాయకులు అధికహాజరుకావాలని కోరారు.

రెండో తరగతి విద్యార్థినికి డెంగీ

పాల్వంచరూరల్: మండలంలోని నాగారం గ్రామ పంచాయతీ పరిధి రేపల్లెవాడకు చెందిన కొప్పు వెంకటేశ్వర్లు – నాగమణి దంపతుల కుమార్తె రెండో తరగతి చదువుతున్న మోక్షిత డెంగీ బారిన పడింది. ఆమె మూడురోజులుగా జ్వరంతో బాధపడుతుండడంతో శనివారం జగన్నాథపురం పీహెచ్‌సీ డాక్టర్ రాజు రక్తనమూనాలు సేకరించారు. ఈ మేరకు డెంగీ సోకినట్లు సోమవారం నిర్ధారణ కావడంతో పాల్వంచ ఏరియా ఆస్పత్రిలో చేర్పించారు.

బదిలీల్లో లోపించిన పారదర్శకత

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి యాజమాన్యం ఈనెల 3న విడుదల చేసిన అధికారుల బదిలీల ఉత్తర్వుల్లో పారదర్శకత లోపించిందని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. గతంలో మూడు, నాలుగు ఏళ్లకు ప్రతీ విభాగంలో బదిలీలు తప్పకుండా జరిగేవని, ప్రస్తుతం పైరవీలకు, పరిచయస్తులకు, నచ్చిన వారికి మాత్రమే అనుకున్న చోట్ల బదిలీలు జరుగుతున్నాయని ఆరోపించారు. విజిలెన్స్ విభాగం లో కంటితుడుపు చర్యగా మాత్రమే బదిలీలు జరిగాయని, ఈ విషయమై తాను సీఎండీకి ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు.

ప్రజా సేవతో మరింత గుర్తింపు

చుంచుపల్లి: అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రజా సేవతోనే సరైన గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన పాలకవర్గం వీడ్కోలు సభలో ప్రజా ప్రతినిధులను సత్కరించారు. జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, ఎంపీపీ బాదావత్ శాంతి ఎంపీడీఓ అశోక్ కుమార్, ఎంపీఓ సత్యనారాయణ, నాయకులు వాసిరెడ్డి మురళి, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పాల్వంచరూరల్: మండల పరిధి పెద్దమ్మగుడి సమీపంలో ఫంక్షన్‌హాల్లో ప్రజా ప్రతినిధుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మడవి సరస్వతి, జెడ్పీటీసీ వాసుదేవరావు, ఎంపీటీసీలను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సన్మానించారు. మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, ఎంపీడీఓ కె.విజయభాస్కరరెడ్డి, తహసీల్దార్ వివేక్, ఎంపీఓ నారాయణ, నాయకులు కోనేరు చిన్ని, మహిపతి రామలింగం, యర్రంశెట్టి ముత్తయ్య, ముత్యాల విశ్వనాథం, వినంశెట్టి పూర్ణచందర్‌రావు, కనకేష్ పాల్గొన్నారు.


పాల్వంచరూరల్: ఎంపీపీ సరస్వతిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని తదితరులు

జూలూరుపాడు: స్థానిక మండల పరిషత అభివృద్ధి కార్యాలయంలో మండల పరిషత్ పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఎంపీడీఓ డి.కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ లావుడ్యా సోని, జెడ్పీటీసీ భూక్యా కళావతి, వైస్ ఎంపీపీ గాదె నిర్మల, ఎంపీటీసీలను సన్మానించారు. సూపరింటెండెంట్ తాళ్లూరి రవి, ఎంపీఓ తులసిరాం, సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, పోలుదాసు గోపాలక్రిష్ణమూర్తి, మంగీలాల్ నాయక్, వాంకుడోత్ కిషన్ నాయక్, గోపు రామక్రిష్ణ, సెక్రటరీలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనకు సహకరించాలి

టేకులపల్లి: గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సూచించారు. టేకులపల్లిలో సోమవారం పర్యటించిన ఆయన పోలీసు శాఖ ఆధ్వర్యాన ముద్రించిన గంజాయి వ్యతిరేక పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం ఎస్సై పి.సురేష్ మాట్లాడుతూ గంజాయి వినియోగం, అమ్మకాలపై 87126 82133, 87126 82135 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. డీఆర్‌డీఓ విద్యాచందన, తహసీల్దార్ నాగభవాని, ఎంపీడీఓ జి.రవీంద్రరావు, ఎంపీఓ గణేష్ గాంధీ, ఎంపీపీ బానోతు ప్రియాంక, ఏపీఎం రవికుమార్ పాల్గొన్నారు.

కొత్తగూడెంఅర్బన్: మాదకద్రవ్యాల వినియోగం వలన కలుగు దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ తెలిపారు. పాత కొత్తగూడెంలోని ఆనందఖని పాఠశాలలో మాదకద్రవ్యాల వినియోగంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. రైల్వేస్టేషన్ ఆవరణ, చుట్టు పక్కల ప్రాంతాల్లో యాంటి డ్రగ్స్ కార్యక్రమంలో భాగంగా ముద్రించబడిన పోస్టర్లను ఆవిష్కరించి, అతికించారు. త్రీటౌన్ సీఐ శివప్రసాద్ అన్నారు. అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

కొత్తగూడెంటౌన్: డ్రగ్స్‌కు అలవాటు పడితే భవిష్యత్ అంధకారం అవుతుందని కొత్తగూడెం టూటౌన్ సీఐ రమేష్‌కుమార్ అన్నారు. ఈ మేరకు రుద్రంపూర్, త్రీఇంక్లైన్, దస్‌భాద్, టూఇంక్లైన్ ప్రాంతాల్లో పోస్టర్లు అంటించి అవగాహన కల్పించారు. ఎస్సై ఖాన్, ఏఎస్సై ఎస్తర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: మండల కేంద్రంలో ప్రధాన కూడళ్లలో డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ పోస్టర్లు అంటించారు. సీఐ ఇంద్రసేనా రెడ్డి, ఎస్సై రాణా ప్రతాప్‌లు పోలీస్ సిబ్బంది ఉన్నారు.


టేకులపల్లి: పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పాటిల్, అధికారులు


కొత్తగూడెంఅర్బన్: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న పోలీసులు, రైల్వే సిబ్బంది


కొత్తగూడెంటౌన్: రుద్రంపూర్‌లో..


జూలూరుపాడు: పోస్టర్లు అంటిస్తున్న సీఐ, ఎస్సై

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి


దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

ఇల్లెందురూరల్: విద్యార్థులు చదువుకు ప్రాధాన్యత నిచ్చి ఉన్నతంగా ఎదగాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. మండలంలోని సీఎస్పీబస్తీ ఎంచాయతీలో కుట్టుశిక్షణ కేంద్రంలో సోమవారం ఆయన పలు పాఠశాలలకు రెండో విడత ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. మండల ప్రత్యేకాధికారి సూర్యనారాయణ, ఎంపీడీఓ ధన్‌సింగ్, ఎంపీవో చిరంజీవి, ఏపీఎంలు దుర్గారావు, సుభాష్, పంచాయతీ కార్యదర్శి షర్మిల తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు నిర్వహించాలి

కొత్తగూడెంరూరల్: జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో వైద్యశిబిరాలు నిర్వహించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ బృందం జిల్లా వైద్యారోగ్య శాఖ సూపరింటెంటెంట్ సుదర్శన్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు విష జ్వరాలు సోకడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముసలి సతీష్, కల్తి వెంకటేశ్వర్లు, డి ప్రసాదు, మోత్కూరు మల్లికార్జున్ ఉన్నారు.

17 నుంచి శిక్షణ తరగతులు

ఇల్లెందురూరల్: ఈ నెల17 నుంచి సిద్దిపేటలో నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ప రాజేష్ పిలుపునిచ్చారు. మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం మహాసభల ప్రచార కరపత్రాలను విడదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను పూర్తిగా గాలికొదిలేసిందన్నారు. పూర్తిస్థాయిలో ఖాళీలు భర్తీ చేయకుండా నిరుద్యోగులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు.

ఇంట్లోకి చొరబడి ఆస్తి నష్టం

ఇల్లెందు: ఇంట్లోకి చొరబడి ఆస్తినష్టం చేసిన ఘటనలో ఐదుగురుపై సోమవారం కేసు నమోదైంది. సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన కాటేపల్లి సుధారాణి ఇంట్లోకి వీరన్న, పద్మ, వెంకన్న, చంద్రశేఖర్‌తో పాటు మరో వ్యక్తి తలుపులు పగులగొట్టి చొరబడి ఆస్తినష్టం చేశారు. సుధారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం సమావేశం


మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

చుంచుపల్లి: జిల్లా తెలంగాణ పంచాయతీరాజ్ నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం సమావేశాన్ని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం అధ్యక్షుడు పులికంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.పాషా, గౌరవాధ్యక్షుడు ఎండీ.ఖమూం హాజరయ్యారు. ఈ మేరకు పులికంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకునే గ్రామ రెవెన్యూ అధికారుల్లో అర్హత కలిగిన నాల్గో తరగతి ఉద్యోగులను కూడా తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

సూపర్‌బజార్(కొత్తగూడెం): విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏఓ గన్యాకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... విశ్వబ్రాహ్మణులకు రూ.1,000 కోట్ల నిధులతో పాలకమండలి ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన విశ్వబ్రాహ్మణులకు పెన్షన్ ఇవ్వాలని, పుస్తెలు, మట్టెలు కార్పొరేట్ జ్యూయలరీ షాపులలో విక్రయించకుండా చట్టం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాపర్తి వెంకటాచారి, జిల్లా కార్యదర్శి వారాధి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి నామోజు గోవిందాచారి, రాష్ట్ర సహాయకార్యదర్శి వారాధి రామాచారి, కొత్తగూడెం 18వ వార్డు కౌన్సిలర్ పోలోజు సత్యనారాయణ, పాల్వంచ అధ్యక్షుడు మొగిలోజు సీతారామాచారి, జిల్లా సహాయ కార్యదర్శి జుజ్జూరి ప్రభాకరాచారి పాల్గొన్నారు.

తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలి

సూపర్‌బజార్(కొత్తగూడెం): ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షను రేకెత్తించిన 1969 తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించి అన్ని విధాలుగా ఆదుకోవాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో ఆగస్టు 5న జరిగిన పోలీసు కాల్పుల్లో మృతిచెందిన కె.రాంచందర్, ఎండి దస్తగిరి సంతాపసభ సందర్భంగా సోమవారం బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద అప్పటి ఉద్యమకారులతో కలిసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా, గొల్లపల్లి దయానందరావు, మ్యాథ్యూస్, మదనయ్య, కూచన కృష్ణార్జునరావు, రాజయ్య పాల్గొన్నారు.

కొత్తగూడెంటౌన్: తెలంగాణ అమరవీరుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని 1963 ప్రత్యేక తెలంగాణ సమరయోధుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు శ్రావణబోయిన నర్సయ్య అన్నారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో జరిగిన అమరవీరులకు ఘన నివాళులర్పించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.శాంతరాం, ఎండీ.సప్తార్ బేగ్, సత్తార్, సైమన్, కృష్ణారావు, సారయ్య, శాంద్‌సాధిక్, మల్లయ్య, కనకయ్య, అనంతరెడ్డిలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ చూపిన మార్గంలో నడవాలి

పాల్వంచరూరల్: బీఆర్ అంబేడ్కర్ చూపిన మార్గాన్ని అందరూ అనుసరించి జ్ఞానవంతులుగా ఎదగాలని సామాజిక వేత్త వెంకటేశ్వరరావు, బహుజన ఐక్యవేదిక నాయకులు బరగడి దేవదానం అన్నారు. మండల పరిధిలోని నాగారంలో కులం పుట్టుక, మతం యువతపాత్ర అనే అంశంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల రాంబాబు,నారకట్ల దుర్గాప్రసాద్, కారుమంచి సాంబశివ, ప్రవీణ్, అనిల్, సుధాకర్, నాగరాజు, జిల్లారపు సత్యనారాయణ, కళ్యాణ్, మాధవ్, సీతారాములు, కాశీ తదితరులు పాల్గొన్నారు.

విషజ్వరాల బారిన ప్రజలు

ఇల్లెందు: జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలు విషజ్వరాలబారిన పడి వణికిపోతున్నా అధికారులు నిద్రమత్తు వదలటం లేదని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల రమేష్ అన్నారు. మంగళవారం ఇల్లెందులో జరిగిన పీవైఎల్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అధికార యంత్రాంగంను పల్లెలకు తరలించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు పూజిత, ప్రీతీ, శేఖర్, కల్యాణి, మేఘన తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, నాయకులు మునిగల శివప్రశాంత్‌లు మాట్లాడుతూ... విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని, విద్యార్థులను కడుపులో పెట్టుకుని చూసుకుంటామని చెప్పి కనీసం విద్యామంత్రిని కూడా నియమించకపోవడం శోచనీయమన్నారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ గన్యాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోత్ నరేందర్, గంగాధర గణేష్, అక్బర్‌పాషా, గోపి, పార్వతి, అనీల్ కుమార్, శ్రీనివాస్, చారి, సంతోష్ పాల్గొన్నారు.

సిగ్నల్ పడింది..


సిగ్నల్ పడడంతో ఆగిన వాహనాలు

సాక్షి ఎఫెక్ట్..

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులు స్పందించి పోస్టాఫీసు సెంటర్‌లో సిగ్నల్ వ్యవస్థను పునరుద్ధరించారు. గత నెల 16న సాక్షిలో ప్రచురితమైన 'సిగ్నల్ పడటం లేదు' అనే కథనానికి స్పందించిన అధికారులు ఈనెల 31న సిగ్నల్ వ్యవస్థను పునరుద్ధరించారు. అయితే పట్టణంలో రద్దీగా ఉండే బస్టాండ్ సెంటర్, సూపర్ బజార్ సెంటర్‌లో కూడా సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేస్తే ప్రమాదాల సంఖ్య తగ్గే అవకాశం ఉంటుందని వాహనదారులు అభిప్రాయపడుతున్నారు.

రాంజీతండాలో వైద్యశిబిరం


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

సుజాతనగర్: మండలంలోని రాంజీతండాలో సోమవారం వైద్యాధికారులు వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. మండల పరిధిలోని సీతంపేట బంజర, రాంజీతండా గ్రామాల్లో జ్వరాలు విజృంభిస్తుండగా 'విష జ్వరాలతో విలవిల' అని 'సాక్షి'లో ప్రచురితం అయిన కథనానికి అధికారులు స్పందించి శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సుకృత ఇంటింటికి వెళ్లి పలువురి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రమేష్, ఏఎన్ఎం వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.